# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com



♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్


సోమవారం 10 జూన్, 2024, పేజీలు 04


## జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్-1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,జూన్ 09, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో గ్రూప్-1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రతిభ కళాశాల, మిమ్స్ ప్లే స్కూల్, ఆర్. బి. హెచ్. వి. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్ష కొరకు జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9 వేల 384 మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా 7 వేల 443 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. నియమ, నిబంధనల మేరకు





అధికారుల సమన్వయంతో పకడ్బందీగా పరీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రంలో ఉదయం 9.30 గం?ల నుండి బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకోవడం జరిగిందని, నిబంధనల మేరకు బూట్లు, మొబైల్ ఫోన్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించలేదని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులు, నిరంతర విద్యుత్ సరఫరా, వేసవి ఉష్ణోగ్రత దృష్ట్యా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, మందులు, ప్రథమ చికిత్స కిట్లు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన

## గ్రూప్-1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 9 జూన్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో గ్రూప్-1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్, పి. టి. జి. గురుకుల పాఠశాల, కాగజ్ నగర్ పట్టణంలోని వసుంధర డిగ్రీ కళాశాల, సెయింట్ క్లారిటీ కాగజ్నగర్ లలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్ష కొరకు జిల్లాలో 13 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 2 వేల 783 మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా 81.13 శాతంతో 2 వేల 258 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. నియమ, నిబంధనల మేరకు అధికారుల సమన్వయంతో పకడ్బందీగా పరీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. బూట్లు, మొబైల్ ఫోన్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించలేదని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**నిర్మల్ జూన్ 9, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ద్వారా జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.నిర్మల్ పట్టణంలోని వశిష్ట, విన్నర్ పాఠశాలలు, డిగ్రీ,పాలి టెక్నిక్ కళాశాలలలో ఆదివారం జరిగిన గ్రూప్ 1 పరీక్ష కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి కలెక్టర్ సందర్శించి పరీక్ష నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అన్నది నిర్ధారణ చేసుకున్నారు. బయో-మెట్రిక్ హాజరు సేకరణ కోసం ప్రత్యేకంగా నియమించబడిన ఇన్విజిలేటర్లను పిలిపించి, బయో-మెట్రిక్ సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. అభ్యర్థుల హాల్ టికెట్లను ఆధార్ వంటి గుర్తింపు కార్డులతో సరిచూసుకున్న తర్వాత మెయిన్ ఎంట్రెన్స్ వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించడం జరిగిందని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఎగ్జామ్ హాల్లోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేనందున అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లలతో క్షుణ్ణంగా తనిఖీ చేశామన్నారు. కలెక్టర్ ఆయా పరీక్షా కేంద్రాల్లోని గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను గమనించి ముఖ్య పర్యవేక్షకులకు పలు సూచనలు చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను అమలు చేస్తూ, ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్ష జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. పరీక్ష సమయం ముగిసేంత వరకు ఎవరినీ బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. కాగా జిల్లాలో 78.8 శాతం మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. మొత్తం 4608 మంది అభ్యర్థులకు గాను 3633 మంది పరీక్ష రాయగా 975 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. జిల్లా యంత్రాంగం ముందస్తుగానే విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో ఎలాంటి ఘటన ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, సజావుగా ప్రిలిమ్స్ పరీక్షలు ముగిసాయి. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, జిరాక్స్ సెంటర్లను మూసివేయించారు.కలెక్టర్ వెంట ఆర్ సి గంగారెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



# సజావుగా ముగిసిన గ్రూపు-1 పరీక్షా

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ చంద్రశేఖర్

**మందమర్రి టౌన్, జూన్ 9, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి మండలంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఐదు కేంద్రాల్లో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. గ్రీన్ వుడ్, సింగరేణి మహిళ డిగ్రీ కళాశాల, తవక్కల్ పాఠశాల, సింగరేణి ఉన్నత పాఠశాల, కార్మెల్ పాఠశాలలో 1608 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 1274 మంది హాజరు కాగా 334 మంది గైర్హాజరైయ్యారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి మందమర్రి తహసీల్దార్ చంద్రశేఖర్ పరీక్షా కేంద్రాలను పరిశీలించగా, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్ పరీక్ష కేంద్రాల భద్రతను పరిశీలించారు. మందమర్రిలో పరీక్ష కేంద్రంలోకి వస్తున్న అభ్యర్థులను హాల్ టికెట్ తో పాటు ధ్రువీకరణ పత్రాన్ని పరిశీలించి, పరీక్ష కేంద్రంలోకి బూట్లు అనుమతి లేకపోవడంతో అభ్యర్థులు బయట విప్పడంతో పరీక్షకు అనుమతించారు. గ్రూప్ పరీక్ష నేపథ్యంలో పట్టణంలో పరీక్ష



కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. పరీక్ష అనంతరం ఎగ్జామ్ షీట్స్ లను స్ట్రాంగ్ రూమ్ కు తరలించారు.

## గ్రూప్ వన్ పరీక్షకు 975 మంది గైర్హాజరు



**నిర్మల్ జూన్ 9, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ద్వారా జరిగిన గ్రూప్-1 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. అని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు,ఆకస్మికంగా పలు పరీక్ష కేంద్రాలు కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లాలో 78.8 శాతం మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. మొత్తం 4608 మంది అభ్యర్థులకు గాను 3633 మంది పరీక్ష రాయగా 975 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**రామకృష్ణాపూర్, జూన్ 09, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ జిల్లా పరిషత్ బాలుర -బాలికల ఉన్నత పాఠశాలలో 1990-91 బ్యాచ్ పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం 34 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులందరూ చదువుకున్న జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు చేరుకున్నారు. అక్కడ నుంచి ర్యాలీగా ఏజోన్, సూపర్ బజార్ మీదుగా సింగరేణి ఆర్కే సి ఓ ఏ క్లబ్ కు చేరుకున్నారు. డిజే సౌండ్స్ మధ్య పూర్వ విద్యార్థులు డాన్సులు చేసుకుంటూ ర్యాలీ చేపట్టారు.క్లబ్ లో అప్పటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు గత స్మృతులను గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉల్లసంగా గడిపారు. ఒకరుని ఒకరు ఆప్యాయంగా సన్మానించుకున్నారు.

## మిస్సెస్ వరల్డ్ పోటీల్లో టైటిల్ అందుకున్న డాక్టర్ చంద్రికకు సన్మానం

**నిర్మల్ జూన్ 9, సూర్య మేజర్ న్యూస్**

మిస్సెస్ వరల్డ్ పీస్ ఇంటర్నేషనల్ 2024 అందాల పోటీల్లో జిల్లా కేంద్రంలోని దేవి భాయి ఆసుపత్రి ప్రముఖ వైద్యురాలు డాక్టర్ చంద్రిక అవినాష్ విన్నర్‌గా సబ్ టైటిల్, కిరీటాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ మహాసభ సభ్యులు ఆదివారం ఆమెను ఘనంగా సత్కరించారు. ఇటు వైద్య వృత్తిని నిర్వర్తిస్తూ కుటుంబ బాధ్యతల్ని మోస్తూనే టైటిల్ సాధించడం పట్ల చాలా గర్వంగా ఉందని సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాయకులు సాయన్న అన్నారు.



## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామోజీరావుకు అశ్రునివాళులు

**మందమర్రి టౌన్, జూన్ 9, సూర్య మేజర్ న్యూస్.**

ఈనాడు, ఈ టివి గ్రూప్ సంస్థల అధినేత, పద్మ విభూషణ్ చెరుకూరి రామోజీ రావు అకాల మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ మందమర్రి జర్నలిస్టులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు రామోజీ రావు చిత్ర పటానికి పూల మాల వేసి అశ్రునివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ మాట్లాడుతూ తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత, విలువలు జోడించిన ఘనత



రామోజీరావుకే దక్కుతుందని, మీడియా రంగంలో ఆయనొక ధ్రువతారగా నిలిచిపోతారని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో పత్రికా రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారని, సినిమా, వ్యాపార, డిజిటల్ మీడియాతో బాటు పలు రంగాలలో తనదైన ముద్రను వేసి ఎంతో మందికి ఉద్యోగాలు, ఉపాధిని కల్పించారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడియోను నిర్మించి తెలంగాణ కీర్తిని చాటారని అన్నారు. అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధకరమని ఆయన మృతి తెలుగు ప్రజలకు తీరని లోటని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దేవరకోట దేవస్థాన ఆలయ వార్షికోత్సవం

**నిర్మల్ జూన్ 9, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర



స్వామి దేవరకోట దేవస్థాన ఆలయ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం స్వామి వారి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు చేపట్టారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కల్యాణ పూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఇందులో ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్, ఇంచార్జీ ఈఓ రవి కిషన్ గౌడ్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా ముగిసిన

## కరాటే సమ్మర్ క్యాంపు

### - ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక ఆడబిడ్డ కరాటే సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవడం చాలా ముఖ్యం

### మంచిర్యాల డి.ఎస్.పి రఘునాథ్ చౌహాన్

**రామకృష్ణాపూర్ ,జూన్ 9, సూర్య మేజర్ న్యూస్.**




రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో నిర్వహించిన కరాటే సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమాన్ని మంచిర్యాలలోని మైత్రి యోగ ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది... ఇట్టి కార్యక్రమంలో ఆరెంజ్, ఎల్లో, గ్రీన్ బెల్ట్ పొందిన వారికి సర్టిఫికెట్స్ లను డి.ఎస్.పి రఘునాథ్ చౌహాన్ చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి టీఎస్పీ మాట్లాడుతూ పిల్లలను ప్రోత్సహిస్తున్న తల్లి తండ్రులకు అభినందనలు తెలుపుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక ఆడబిడ్డ కరాటే సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవడం చాలా ముఖ్యం ఇవి వారి ఆత్మ రక్షణకే కాకుండా కాన్ఫిడెంట్ లెవెల్స్ పెంచడంతోపాటు మనో ధైర్యాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తుందని ప్రతి సారి పిల్లలతో తల్లి తండ్రులు కాని ఎవరు కానీ తోడు ఉండరు, కాబట్టి ఇలాంటి కరాటే ఆత్మ రక్షణ విద్యలు నేర్చుకొని ఉంటే వారికి వారే పదిమందితో సమానమైన ఆత్మ స్థైర్యం కలిగి ఉంటారని అలాగే విద్యతోపాటు ఏదో ఒక ఆక్టివిటీస్ అదనంగా ఉన్న ఎడల వారు భవిష్యత్తులో అతి తక్కువ సమయంలోనే ఉన్నతమైన స్థానంలో ఉంటారని తెలపడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో మాస్టర్ జుల శ్రీనివాస్, సతీష్ రామ్, తల్లితండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఆదర్శ విద్యార్థికి ఘన సన్మానం



**కడెం,జూన్ 09, సూర్య మేజర్ న్యూస్ :**
మండలంలోని గడ్డం మైపాల్ రెడ్డి గీత దంపతుల ప్రథమ కుమారుడు గడ్డం అన్వేష్ రెడ్డి బీటెక్ సెయింట్ మార్టిన్ కాలేజీలో హైదరాబాదులో పూర్తిచేసుకుని, పీజీ ఎంఎస్ అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయం సంస్థ ఇల్లినాయిస్ లో చదువుకునే అవకాశం రావడంతో అక్కడికి వెళ్లి చదివి ఫస్ట్ క్లాస్ లో పాస్ అవ్వడం జరిగింది. ఇందుకు గాను అతను నేటి విద్యార్థులకు ఆదర్శంగా వుండటం హర్షనీయమని పశ్చిమ జిల్లా విద్యార్థి బి ఆర్ ఎస్ నాయకులు కొప్పుల నరేష్ అన్నారు. అనంతరం వారిని వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. ఇందులో ఎంపీపీ ఎస్ లింగాపూర్ ప్రధాన ఉపాధ్యాయులు కూచన పెల్లి శ్రీనివాస్ , నేదురి జాకబ్, కోలా నరేష్, మేకల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కాగజ్ నగర్ టౌన్,జూన్ 09, సూర్య మేజర్ న్యూస్ :**
పట్టణంలోని బాలభారతి ఉన్నత పాఠశాల 1994-95 యొక్క ఎస్ఎస్సి బ్యాచ్ స్థానిక రాయల్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అధ్యాపకులను ఆహ్వానించి వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. విద్యార్థులు సైతం తాము చదువుకున్న రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా కలుసుకొని ఇట్టి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు ఎమ్మాజీ సతీష్ బుక్క బాలు, సదానందం అనిల్ ప్రతాప్ పోతురాజుల రమేష్ కిరణ్ నాగరాజు సరిత సుజాత రాజేశ్వరి పైడి సంతోష్ బాబురావుతదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10వ తేదీ నుండి యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,జూన్ 09, సూర్య మేజర్ న్యూస్ :**
లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా నిలిపివేయబడిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 10వ తేదీ నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులలో నిమగ్నమై ఉండటం వలన ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని, ఈ నెల 10వ తేదీ నుండి ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని, ఈ విషయాన్ని గమనించి వివిధ సమస్యల పరిష్కారం కొరకు అర్జీదారులు తమ దరఖాస్తులను అందజేయవచ్చని తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

**నిర్మల్ జూన్ 9, సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొట్టే శేఖర్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట గల అమరవీరుల స్థూపం వద్ద అమరులకు ఆదివారం నివాళు లర్పించారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాలా ఇంటి స్థలం పెన్షన్ సౌకర్యం బస్సులో ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ లోకేశ్వరం అధ్యక్షులుగా సంటేన్న ఎన్నిక

**లోకేశ్వరం,జూన్ 09,సూర్య మేజర్ న్యూస్**
లోకేశ్వరం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మండల కమిటీ ఎన్నిక స్థానిక శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షులుగా సంటేన్న,ప్రధాన కార్యదర్శిగా



ఎం.ఆంజనేయులు,గౌరవాధ్యక్షులుగా సుదర్శన్ రెడ్డి,సలహాదారులుగా ఎం.శ్రీధర్,చిన్న రావు, ఉపాధ్యక్షులుగా మహేందర్,తండసాగర్,కోశాధికారిగా శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా నాయకులు చాకేటి లస్మన్న,తెలంగాణ ఉద్యమ చరిత్ర పుస్తక రచన బాధ్యులు జాదవ్ పుండ్లిక్ రావు,జనార్ధన్ రెడ్డి,గంగుల చిన్నాన్న,ఉద్యమకారులు ఎం.శ్రీధర్,చిన్న రావు,ఆంజనేయులు,నాగరావు,భోజరం తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్న విద్యార్థికి ఘనంగా సన్మానించిన అధ్యాపకుడు

**కుబీర్,జూన్ 09,సూర్య మేజర్ న్యూస్**



కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సాప పండరి సామాజిక సేవలో తమిళనాడులోని హొసూరు పట్టణంలో గౌరవ డాక్టరేట్ పట్టాను పొందారు. రసాయన శాస్త్ర అధ్యాపకుడు వద్నం వినాయక ప్రసాద్ నిజామాబాద్, డిఆర్టి కోర్టు జనరల్ సెక్రటరీ,ప్రముఖ న్యాయవాది దేవేళ్ళ రాఘవులు వారి సతీమణి దేవుళ్ళ రాధిక కుబీర్ గ్రామంలోని విఠలేశ్వర మందిరంకు వచ్చి డాక్టర్ సాప పందరిని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.

## జేఈఈ అడ్వాన్స్‌లో మండల విద్యార్థి ప్రతిభ

**వాంకిడి, జూన్ 09,సూర్య మేజర్ న్యూస్,**




ప్రభుత్వం ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన దుర్గం మహేందర్, జ్యోతీ దంపతుల కుమారుడు దుర్గం అర్జున్ ప్రతిభ కనబర్చారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపిసి గ్రూపులో కళాశాల టాపర్గా నిలిచిన అర్జున్ ప్రభుత్వం నిర్వహించిన జేఈఈ పరీక్షలోనూ ఉత్తమ ప్రతిభను చాటారు. ఆల్ ఇండియా స్థాయిలో జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో 1782వ ర్యాంకు సాధించి మండలానికి, ప్రభుత్వ కళాశాలకు గుర్తింపు తీసుకు వచ్చారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ ప్రోత్సాహం, అధ్యాపకుల ఉత్తమ శిక్షణతో జేఈఈలో ర్యాంకు సాధించడం సాధ్యపడిందని అర్జున్ తెలుపుతున్నాడు. కళాశాల సిబ్బందితో పాటు మండల వాసులు అర్జున్ను అభినందించారు.

## నవోదయ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**రామకృష్ణాపూర్, జూన్ 09, సూర్య మేజర్ న్యూస్.**
రామకృష్ణాపూర్ నవోదయ ఆర్కేఫోర్ గడ్డ శాంతినగర్ పాఠశాలలో 2007-08 బ్యాచ్ పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. 17ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులందరూ చదువుకున్న నవోదయ పాఠశాలకు చేరుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు గత స్మృతులను గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉల్లశంగా గడిపారు. ఒకరుని ఒకరు ఆప్యాయంగాసన్మానించుకున్నారు.

## పల్సి గ్రామంలో ఘనంగా గ్రామ దేవతలకు పూజలు



**కుబీర్,జూన్ 09,సూర్య మేజర్ న్యూస్**
కుబీర్ మండలం పల్సి గ్రామంలో నేడు ఆదివారం పర్వదినం సందర్భంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలను గ్రామస్తులు నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా గ్రామ మహిళలు నెత్తిన బోనాలతో,డప్పు వాయిద్యాలతో ఘనంగా అమ్మవారికి బోనాలను సమర్పించారు.అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఏటా కూడా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు.

## అత్యవసర సమయంలో ఆదివాసి మహిళకు రక్తదానం - ఎమ్మెల్యే చొరవతో స్పందించిన యువకుడు

**కడెం,జూన్ 9, సూర్య మేజర్ న్యూస్ :**
నిర్మల్ జిల్లాలోని కడెం మండలం కొత్త మైసంపేట్ గ్రామానికి చెందిన ఆదివాసి మహిళ ఆడ తురుపబాయి రక్తహీనతతో బాధపడుతూ, బాధిత మహిళ ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో చేరగా, విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ జిల్లా కేంద్రంలోని ఆదిలాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డిను ఫోన్ ద్వారా సంప్రదించారు. మహిళలకు అవసరమైన బి పాజిటివ్ రక్తాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.దీంతో వెంటనే స్పందించిన సామ రూపేష్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని అడ గ్రామానికి చెందిన మహేందర్ ను సంప్రదించి మహిళలకు అవసరమైన రక్తాన్ని అందించేలా చర్యలు తీసుకున్నారు. అత్యవసర సమయంలో మహిళకు కావలసిన రక్తాన్ని అందించడంతో సకాలంలో వైద్యులు ఆమెకు రక్తం ఎక్కించారు. దీంతో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సామ రూపేష్ రెడ్డితో పాటు మహేందర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో రూపేష్ రెడ్డి, మహేందర్ లతో పాటు ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



సూర్య www.suryaa.com సోమవారం 10 జూన్ 2024

బెల్లంపల్లి సిఓఈ కొనసాగుతున్న

# విజయాల పరంపర

## - జెఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో తిరుగులేని ఫలితాలు
## - అభినందించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్






**బెల్లంపల్లి, జూన్ 9, సూర్య మేజర్ న్యూస్:** మొన్న ఇంటర్, నిన్న నీట్, నేడు జెఈఈ.పరీక్షలు ఏదైతేనేం ఫలితాల్లో ప్రభంజనమే అన్నట్లుగా బెల్లంపల్లి సిఓఈ విద్యార్థులు విజయాలు సాధిస్తున్నారు. ఆదివారం ఎన్టీఏ వెల్లడించిన జెఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ(సిఓఈ) బెల్లంపల్లి జాతీయ స్థాయి ఉత్తమ ర్యాంకులతో అబ్బురపరిచింది.కళాశాల నుండి హాజరైన 9 మంది విద్యార్థుల్లో నలుగురు క్వాలిఫై కావడమేకాకుండా జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి ఔరా అనిపించారు. వీరిలో ఆడె నవనీత్ 1171 ర్యాంక్ తో కళాశాల టాపర్గా నిలిచాడు.అదేవిధంగా దుర్గం చరణ్ తేజ్(2778),వెలుతురు అఖిల్(3679),రాంటెంకి శివ(7476)లు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి ఆదిలాబాద్ రీజియన్‌కు గొప్ప పేరు తీసుకొచ్చిన బెల్లంపల్లి సిఓఈ విద్యార్థులను

### అభినందించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి బెల్లంపల్లి ప్రతిష్టను పెంచిన సిఓఈ విద్యార్థులు అభినందనీయులని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. ఫలితాలు వెల్లడయిన సందర్భంగా ఫోన్ లో విద్యార్థులను పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ప్రణాళికతో నాణ్యమైన విద్యను గ్రామీణ పేదింటి బిడ్డలకు అందించడానికి నిర్విరామంగా కృషిచేస్తున్న అధ్యాపకులను సమాజం గుర్తిస్తుందన్నారు. ఉత్తమ ఫలితాలతో ముందజలో ఉంటున్న సిఓఈ ఇతర విద్యాసంస్థలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.అదేవిధంగా ఆదిలాబాద్ రీజియన్ సంక్షేమ గురుకులాల ఆర్సిఓ కొప్పుల స్వరూపరాణి విద్యార్థులను అభినందించారు.

మారుమూల గ్రామాలల్లో రైతులకి

# బిజి 3 (రౌండప్ )నకిలీ విత్తనాలను సరఫరా

## - సంగెపు బొర్రన్న రైతు స్వరాజ్య వేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు

**ఇచ్చోడ జూన్ 09 సూర్య మేజర్ న్యూస్ :** ఇచ్చోడ మండల కేంద్రములో రైతులతో కలిసి ఈ ఖరీఫ్ సీజన్లో రైతులకి బిజీ 3 (,రౌండప్ )పత్తి విత్తనాలను గుజరాత్ నుండి తీసుకొస్తున్న చిరు వ్యాపారస్తులు సరఫరా చేస్తున్నా దృశ్యాలు కోకొల్లలుగా కనిపిస్తుంది. ఈ బిజీ 3 విత్తనాలను సరఫరా చేస్తున్నా వారిపైన వ్యవసాయ శాఖ వారు నిమ్మకు నీరెత్తి నట్టుగా



వ్యవహారిస్తున్న దృశ్యాలు కనిపించిన వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా,మరొక పక్క రాష్ట్ర ప్రభుత్వం సర్టిఫాయిడ్ చేసినటువంటి విత్తనాలను అందించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గుజరాత్ నుండి, తీసుకొచ్చిన బిజీ త్రీ విత్తనాలను రైతులను ఆసరాగా తీసుకొని రైతులకు ఈ విత్తనాలను అంట గట్టడడంతో, మరి ముఖ్యంగా ఏజెన్సీ గ్రామాలల్లో బిజీ త్రీ విత్తనాలు వచ్చే అవకాశం ఉందని అయన అన్నారు. రైతులు ఈ విత్తనాలను తీసుకొని నష్టపోయే పరిస్థితి ఉంది. దీనిపైన జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు మరియు విజిలెన్స్,టాస్క్ పోర్స్ అధికారులు కలిసి నకిలీ బిజీ త్రీ వత్తనాలు అమ్ముకునే వారిపైన దృష్టి సారించవలసిన అవసరం ఉంది. నకిలీ బిజీ త్రీ విత్తనాలను అమ్మిన డీలర్ల పైన కఠిన చర్యలు తీసుకొని వారి ఏజెన్సీని రద్దు చేసి పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలి.రైతులు తీసుకునే విత్తనాల రకాలు రాసి 659, మనిమేకర్, ప్లాటినం, చంద్ర గోల్డ్, రాసి 797 సోయాబిన్‌లో ఉన్న రకాలు కూడా గ్రీన్ గోల్డ్, ఈగల్ వివిధ రకాలైన విత్తనాలను రైతులకి భరోసా ఉండే విదంగా,నాణ్యమైన విత్తనాలు తీసుకోవలిసిన




అవసరం ఉందని అయన ఒ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దూర దృష్టితో అలోచించి రైతులకి సర్టిఫాయిడ్ చేసిన విత్తనాలను అందించినట్లయితే ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుంది. మరొక పక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విత్తన రాయితీ చట్టాన్ని అములు చేసేవిదంగా కృషి చేయవలిసిన అవసరం ఉంది. ఇందులో పాల్గొన్న రైతులు రమేష్, కర్తర్ సింగ్, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్



**మంచిర్యాల టౌన్, జూన్ 9,సూర్య మేజర్ న్యూస్ :** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో మంచిర్యాల జోన్,మంచిర్యాల పట్టణ కేంద్రంలోని హింది స్కూల్, ప్రభుత్వ బాలుర స్కూల్ లలో ఏర్పాటు చేసిన గ్రూప్ 1, ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పర్యవేక్షించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్ తరలింపు గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున 500 మీటర్లలోపు ఎవరు కూడా గుమి కూడా వద్దని సూచించారు.సిపి వెంట మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్,అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు,మంచిరాల ఏసిపి ఆర్ ప్రకాష్,మంచిర్యాల ఇన్స్పెక్టర్ బన్సీలాల్,మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్,ఎస్ఐలు ఉన్నారు.

## గత ఐదు రోజులుగా సిగ్నల్స్ రావడం లేదని ధర్నాకు దిగిన గ్రామస్తులు



**బజార్ హత్నూర్ జూన్ 09 సూర్య న్యూస్** మండలంలోని పిప్రి గ్రామంలో గత ఐదు రోజులుగా జియో సిగ్నల్స్ రావడం లేదని గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని గ్రామస్తులను విషయం అడగ్గా వారు గత ఐదు రోజులుగా మా ఊళ్లో జియో టవర్‌కు విద్యుత్ నిలిపి వేయడంతో సిగ్నల్స్ రావడం లేదన్నారు.అట్టి విషయాన్ని విద్యుత్ అధికారులకు అడగ్గా జియో యాజ మాన్యం పెండింగ్ బిల్లు బకాయి ఉన్నందున టవర్‌కు విద్యుత్ నిలిపి వేశామని అన్నారు.అనంతరం పోలీసువారు విద్యుత్ అధికారులతో మాట్లాడి సాయంత్రం వరకు సిగ్నల్ వచ్చేలా చేస్తామని చెప్పడంతో గ్రామస్తులు రాస్తారోకో విరమించుకున్నారు.

# ఎక్స్ ఆర్మీ సర్వీస్మెన్ అసోసియేషన్ సమావేశం

**కాగజ్‌నగర్ టౌన్,జూన్09,సూర్య మేజర్ న్యూస్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని శిశుమందిర్ హైస్కూల్‌లో ఆదివారం ఎక్స్ ఆర్మీ సర్వీస్మెన్ అసోసియేషన్ సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చచినట్లు అసోసియేషన్ అధ్యక్షులు శివ కుమార్ నాయర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల రిటైర్డ్ అయిన ముగ్గురు జవాన్లను అసోసియేషన్ లో సభ్యత్వం తీసుకోవడం జరిగిందని అన్నారు. అలాగే సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తమ అసోసియేషన్ కు జులై మాసంలోగా స్థ లం కెటాయిస్తామని హామీ ఇచ్చారని, స్వాతంత్ర్య దినోత్సవం నాడు తమ స్థలంలోనే జాతీయ జెండాను ఎగురవేస్తామని అన్నారు. అలాగే త్వరలో కొమురం భీం జిల్లాలో ఎన్ సీసీ కోచింగ్ సెంటర్ కూడా ప్రారంభం అవుతుందని అన్నారు. కలెక్టరేట్ లో ఎక్స్ అర్వీస్ మెన్ లకు ప్రత్యేక ఆఫీస్ ను కెటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ సర్వీస్ మెన్ సభ్యులు, పాల్గొన్నారు.

